ఆహార నాణ్యతలో అలసత్వం తగదు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- హాస్టళ్లు, పాఠశాలలను పర్యవేక్షించాలి
- కలెక్టర్ విజ యేంధిర బోయి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 12 : విద్యాలయాల్లో ఆహార నాణ్యతలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు చేపడతామని కలెక్టర్ విజయేం దిరబోయి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబం ధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో వంట గదులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యాసంస్థల్లో పౌష్టికా హారం, మెనూ అమలు పర్య వేక్షణకు ప్రభుత్వ శాఖల నుంచి సూపర్‌వైజరీ అధికారులను నియ మించినట్లు తెలిపారు. డైట్ ఛార్జీల పెంపునకు అనుగుణంగా ఈ నెల 14న నూతన మెనూ అమలు కార్యక్రమం ఘనంగా నిర్వ హించాలని సూచించారు. కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆల్ ఇండియా సర్వీస్, జిల్లా అధికారులు పాల్గొం టారని తెలిపారు. నూతన మెనూకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికా హారం తప్పనిసరిగా అందేవిధంగా చర్యలు చేపట్టాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్ర తాప్, మోహన్‌రావు అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలపై సమీక్ష..

గ్రూప్-2 పరీక్షల నిర్వ హణపై చీఫ్ సూపరిం టెండెంట్లతో కలెక్టర్ విజయేందిరబోయి గురువారం సమావేశం నిర్వ హించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు తాగు నీరు, మౌలిక సదుపా యాలు కల్పించాలన్నారు. సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకు వెళ్లేందుకు ఎవరికీ అనుమతి లేదన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కృష్ణయ్యగౌడ్ కుటుంబానికి లక్ష్మారెడ్డి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 12 : జడ్చర్ల మండలం లింగంపేట మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్ బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి లిగంపేటకు చేరుకొని కృష్ణయ్య పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. లక్ష్మారెడ్డి వెంట పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, యాదయ్య, ఇమ్ము, శ్రీకాంత్, ప్రణీల్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి అంజన్న బ్రహ్మోత్సవాలు


పడమటి ఆంజన్న మూల విరాట్

మక్తల్, డిసెంబర్ 12 : ఎంతో ప్రసిద్ధిగాంచిన పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారం భమవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ధ్వజారోహణతో స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని అర్చకుడు ప్రాణేశాచారి తెలిపారు. ఈ నెల 19వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని, 14న నెమలి వాహన సేవ, ప్రభోత్సవం, 15న రథోత్సవం, 16న పాల ఉట్లు, 17న చక్ర తీర్థ స్నానం, అశ్వవా హన సేవ, 18న వాహన సేవ, 19న కల్పవృక్ష వాహన సేవతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన..

పడమటి ఆంజ నేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతం చేసినట్లు మక్తల్ మున్సిపల్ కమిషనర్ బోగేశ్ తెలిపారు. గురువారం బ్రహ్మోత్సవాలకు సంబం ధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

రేపటి నుంచి రాజమూర్‌లో ఉత్సవాలు..

మఖ్తల్ మండలంలోని ఉప్పర్‌పల్లిలో వెలిసిన రాజమూర్ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు అర్చకుడు శ్యాం సుందర్ జోషి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 14న పల్లకీసేవ, గంగాజల స్నానం, 15న ప్రభోత్సవం, 16న రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నెహ్రూ గంజిలో పారిశుధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

విద్యాశాఖలో విలీనం చేయాలి

నిరసనలో పాల్గొన్న సమగ్ర శిక్షణ ఉద్యోగులు

నారాయణపేట, డిసెంబర్ 12: పద్నాలు గేళ్లుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశా ఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కమిటీ జిల్లా నాయకులు ఎల్లా గౌడ్, అల్తాఫ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనలో భాగంగా జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెగ్యులర్ చేసేవరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అందించాలని కోరారు. అధికారంలోకి వస్తే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామనని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే హామీని నిల బెట్టు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శాలినీ, గంగమ్మ, రత్నమాల, సరస్వతి, ఆరీఫ్, నారాయణపవార్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 13-12-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింటు శ్రీ మొహమ్మద్ అజీమ్ తండ్రి యం.డి షరీఫ్ వృత్తి వ్యాపారము, నివాసము గంగాపూర్ గ్రామము, జడ్చర్ల మండలము మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, మహబూబ్‌నగర్ జిల్లా,జడ్చర్ల మండలము, బాదేపల్లి గ్రామ శివారులోని సర్వే నెం. 103 నందలి ప్లాటు నెంబరు 97/1, విస్తీర్ణము 153 చదరపు గజములు గల ప్లాటుకు నా క్లయింటు యజమాని.పై కనబరచిన ప్లాటుకు సంబంధించిన లింకు దస్తావేజు నెంబరు 5780/2005, తేది. 26.11.2005, S.R.O. జడ్చర్ల ప్రస్తుతము నా క్లయింట్ ఆధీనములో లేదు. పై కనబరచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

పై ప్లాటుకు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.97. **పడమర:** 20 ఫీట్ల వెడల్పు రోడ్డు. **ఉత్తరం:** జడ్చర్ల శివారు. **దక్షిణము:** ప్లాటు నెం.98.

GOPAL JHAWAR, Advocate
30-141, Venkateshwara Colony, Jadcherla-509301, Mahabubnagar Dist.
Cell : 9291211196

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

మరికల్, డిసెంబర్ 12: స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వ హించేందుకు అఖిలపక్ష నాయకులు సహకరించాలని ఎంపీడీవో కొండన్న కోరారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. జీపీలవారీగా ఓటరు జాబితా రూపొందించడంతోపాటు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల్లో సమస్యలుంటే తెలపాలని ఆయన కోరారు.

అఖిలపక్ష సమావేశం..

దేవరకద్ర, డిసెంబర్ 12 : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో అధ్య క్షతన మండలంలోని అన్ని పార్టీల నాయకులతో పోలీంగ్ కేంద్రాలపై సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగం గా పోలింగ్ కేంద్రాల నిర్వహణపై సమీక్షించినట్లు తెలిపారు.

మిషన్ భగీరథ పనుల పరిశీలన

24వ వార్డులో మిషన్ భగీరథ మరమ్మతులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 12 : జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డులో సంతో షిమాత ఆలయానికి వెళ్లే దారిలో చేపడుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను గురువారం వార్డు కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి పరి శీలించారు. కొద్ది రో జులుగా పైప్‌లైన్ లీకేజీ అవుతుండగా, మరమ్మతు చేయించారు.

ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న పంచమ సిద్ధిలింగ స్వామి, ఆదిత్య పరాశ్రీ, భక్తులు

ఊట్కూర్, డిసెంబర్ 12 : సనాతన ధర్మ పరిర క్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేర డుగం పశ్చిమాద్రి విరక్తి మఠం పీఠా ధిపతి పంచమ సిద్ధలింగ స్వామి, బిజ్వారం అంబ్రక్షేత్రం గురువు ఆదిత్యపరాశ్రీ, శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురో హిత్,ధర్మశాస్త్రం పీఠం గురువు శివానంద స్వామి, అచలగురు ఆశ్రమం వ్యవస్థాపకులు గురుచర ణానంద దత్తయ్య రాజ యోగి భక్తులకు ఉపదేశం చేశారు. గురువారం మండలకేంద్రంలోని గోషాల హనుమాన్ ఆలయంలో యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతి ష్ఠకున పూజా కార్యక్రమాలు పురోహితుడు హరిసర్వత్తమాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ శంకరప్ప, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సూర్యప్రకాశ్‌రెడ్డి, అరవిందకుమార్, మాజీ టీఏ స్ఓఎస్ చైర్మన్ దేవరి మల్లప్ప, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండయ్య పాల్గొన్నారు.

శరణుఘోష పుస్తకాల ఆవిష్కరణ

శరణుఘోష పుస్తకాలు ఆవిష్కరిస్తున్న మాలధారులు

నారాయ ణపేట టౌన్, డిసెంబర్ 12: పట్టణంలోని శబరి పీఠంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్య రూపొం దించిన అయ్యప్పస్వామి శరణుఘోష పుస్తకాలను ఆవిష్కరించారు. అంతకుముందు పుస్తకాలకు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాల ధారణ చేసిన భక్తులు పూజా విధానంతో పాటు దీక్షా కాలంలో దినచర్యలో ఎలా ఉండాలో తెలిపేందుకు ఈ పుస్తకం ఉపయోగప డతుందని భీమయ్య తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వెంకటేశ్, బాలాజీ, కన్నయ్య, రాజు, భీమప్ప, బాలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలతో సమాజ ప్రగతి

విద్యార్థుల ప్రదర్శనలపై వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

- అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 12 : సమాజ ప్రగతికి నూతన ఆవిష్కరణలు దోహదపడతాయని అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అయో ధ్యనగర్ ఫాతిమా విద్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంపొం దించేందుకు ఈ ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పాఠశాల స్థాయి నుంచి శాస్త్ర సాంకేతిక అంశాలపై ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. డీఈవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు కొనసాగే వైజ్ఞానిక ప్రదర్శనలో 200 ఎగ్జిబిట్స్ విద్యార్థులు ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీఎంవో బైకని బాలుయాదవ్, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, 10వ వార్డు కౌన్సిలర్ రాణి, ఫాతిమా విద్యాలయం ప్రిన్సిపాల్ థెరిస్సా, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, డీఈవో సూపరింటెం డెంట్ శంభుప్రసాద్, ఎంఈవోలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభిస్తున్న డీఈవో ప్రవీణ్‌కుమార్, సీఎంవో, ఏఎంవో, ఎంఈవోలు

ఊరచెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు

ధన్వాడ, డిసెంబర్ 12: మండలంలోని మంత్రోనిపల్లిలో ఊర చెరువు సర్వే నెంబర్ 254,255లో ఉన్న 16.20 ఎకరాల భూమిని కొందరు ఆక్ర మిం చుకొని పంటలను సాగు చేస్తున్నారని.. వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని గురువారం రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ సింధుజాకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. చెరు వులో మత్స్యకారులు చేపలు వదిలారని, నీరు ఉంటేనే చేపలు బతుకుతాయన్నారు. చెరువు కబ్జా చేసి పంటలు వేయడంతో నీరు ఖాళీ అయితే మత్స్యకారులకు నష్టం వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో కిష్ట ప్ప, హన్మంతు, రాములు, నర్సింహులు, వెంకటయ్య, కృష్ణయ్య, బాలరాజు, తిమ్మయ్య పాల్గొన్నారు.

ట్యాలెంట్ టెస్ట్‌లో విద్యార్థిని ప్రతిభ

శిరీషను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దామరగిద్ద, డిసెంబర్ 12: మండలంలోని మొగ ల్‌మడ్క పాఠశాల విద్యార్థిని శిరీష జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి గణితం ట్యాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచిందని ఎంఈవో కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు.

గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయాలి

జడ్చర్ల మినీ స్టేడియంలో ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

జడ్చర్ల, డిసెంబర్ 12 : జడ్చర్లలోని బాదేపల్లి బాలురపాఠశాల, మినీ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. మండల స్థాయిలో వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు

బాలానగర్, డిసెంబర్ 12 : సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం బాలానగర్ మండలంలో ఉత్సా హంగా నిర్వహించారు. స్థానిక బాలికల గురుకులం క్రీడా మైదానంలో నిర్వహించిన పోటీలను తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో అనిల్‌కుమార్ రెడ్డి ఎంఈవో శంకర్ ప్రారం భించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

దేవరకద్ర, డిసెంబర్ 12 : గెలుపోట ములు సమానంగా స్వీకరించాలని తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో బలరాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెంకటసాయి పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు ముగిశాయి.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

భూత్పూర్, డిసెంబర్ 12 : క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎంపీవో శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవర ణలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మండల స్థాయి నుంచి జిల్లా జట్టుకు ఎంపికలు చేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే..

మిడ్జిల్, డిసెంబర్ 12 : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఆమె ప్రారం భించారు.

మాగనూరులో..

మాగ నూరు, డిసెంబర్ 12 : మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను తాసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీవో రహీ మొద్దీన్, ఎంఈవో అని ల్‌గౌడ్, ఎమ్మెల్యే తనయుడు అచ్యు త్‌రామ్ గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారం భించారు.

కందులు@రూ.11,625

నారాయణపేట టౌన్, డిసెంబర్ 12: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం 23 క్వింటాళ్ల హంసరకం ధాన్యం విక్రయానికి రాగా.. క్వింటాకు గరిష్ఠంగా రూ.2,650, కనిష్ఠంగా రూ. 2,449 ధర పలికాయి. 1,017 క్వింటాళ్ల సోన ధాన్యం విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,696, కనిష్ఠంగా రూ.1,841 ధర పలికింది. 1,135 క్వింటాళ్ల ఎర్రకందులు విక్ర యానికి రాగా.. క్వింటాకు గరిష్ఠంగా రూ.11,625, కనిష్ఠంగా రూ.8, 406 ధర పలి కింది. 394 క్వింటాళ్ల తెల్లకందులు విక్రయానికి రాగా.. క్వింటాకు గరిష్ఠంగా రూ.11,640, కనిష్ఠంగా 9,588 ధర పలి కినట్లు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

ఆర్చరీ రాష్ట్ర జట్టు కోచ్‌గా జ్ఞానేశ్వర్

మహబూ బ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 12 : జార్ఖండ్ రాష్ట్రం టాటానగర్‌లో ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి ఆర్చరీ చాంపియ న్‌షిప్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు కోచ్‌గా జిల్లా ఆర్చరీ కోచ్ జ్ఞానేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, సెక్రెటరీ అరవింద్ గురువారం ఉత్తర్వులిచ్చారు. జ్ఞానేశ్వర్‌ను ఆర్చరీ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రాథోడ్, సెక్రెటరీ రాంచందర్ అభినం దించారు.

నీటి శుద్ధి యంత్రం వితరణ

మిడ్జిల్, డిసెంబర్ 12 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి గురువారం అంద జేశారు. పాఠశాల కోసం తమ వంతు సాయంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు బాల్‌శంకర్, మెగా న్యూస్ రాఘవేందర్ ఉచితంగా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సరత్వతి, ఎస్సై శివనాగేశ్వర్ నాయడు, మాజీ ఎంపీటీసీ గౌస్ ఉన్నారు.

నేడు ఫుడ్ కమిషన్ చైర్మన్ పర్యటన

మక్తల్, డిసెంబర్ 12 : ఇటీవల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకోవడంతో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి బృందం శుక్రవారం మక్త ల్‌లో పర్యటించనున్నట్లు ఎంపీడీవో రమేశ్‌కుమార్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.

సర్వే పరిశీలించిన కమిషనర్

జడ్చర్ల, డిసెంబర్ 12 : జడ్చర్ల మున్సిపాలిటిలోని వార్డుల్లో నిర్వ హిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దర ఖాస్తులను గురువారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాం త్‌రెడ్డి, జ్యోతికృష్ణారెడ్డి, రాజు పరిశీలించారు.

అందుబాటులో వరి విత్తనాలు

జడ్చర్ల, డిసెంబర్ 12 : యాసంగికి సీజ న్‌కు కావాల్సిన వరి, మొక్క జొన్న విత్తనాలు వ్యవసాయ కార్యాలయంలో అందు బాటులో ఉన్నట్లు జడ్చర్ల వ్యవసాయశాఖ అధికారి గోపినాథ్ తెలిపారు. వరికి సంబం ధించి కేఎంఎన్-1638 రకం వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 15కేజీల బ్యాగు ధర రూ.350కి అందు బాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవి ధంగా మొక్క జొన్న బయోసీడ్-9544 రకం విత్తనాలు అందు బాటులో ఉన్నాయని, 5కేజీల బ్యాగు ధర రూ.1125గా ఉన్నట్లు ఏవో గోపినాథ్ తెలిపారు. వరి, మొక్క జొన్న విత్తనాలు అవసరమైన రైతులు పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను తీసుకొచ్చి విత్తనాలను తీసుకోవాలని కోరారు.

కాపర్‌వైర్ చోరీ

మాగ నూరు/కృష్ణ, డిసెంబర్ 12 : మండలంలోని కుసుమూర్తి, తంగిడిగి గ్రామాల్లో నెల వ్యవ ధిలో మూడు ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్‌వైర్లు, ఆయిల్ దొంగతనాలు జరుగుతున్నాయి. తంగేడిలో బుధవారం అర్ధరాత్రి సమయంలో రాచన్నగౌడ్ రైతుపొలంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్, ఆయిల్ ఎత్తు కెళ్లారు. దీని విలువ సుమారు రూ.2ల క్షలు ఉంటుందని రైతు వాపో యాడు ఘటనపై రైతు రాచన్నగౌడ్ కృష్ణ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశాడు.

ఎంఈవోలకు సన్మానం

ఎంఈవోలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవాబ్‌పేట, డిసెంబర్ 12 : నవాబ్‌పేట ఎంఈవోగా పనిచేసి బదిలీపై వెళ్లిన రాజునాయక్‌ను, ఇటీవల నూతన ఎంఈఓగా వచ్చిన నాగ్యానాయ క్‌ను మండలంలోని ఉపాధ్యాయులు గురువారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు యాదయ్య, విజయ్‌కుమార్ గౌడ్ రాములు, భూపతి సింగ్, సదాశివుడు, నర్సిం హులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

నవా బ్‌పేట, డిసెంబర్ 12 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపడుతున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో జయరా మ్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని పోమాల, కేశవరావుపల్లి గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటి సర్వేను గురువారం ఆయన పరిశీలించారు.

చిరుత సంచారం.. భయాందోళనలో రైతులు

దామర గిద్ద, డిసెంబర్ 12: మండల కేంద్రంలో గురువారం చిరుత ఒక రైతుపై దాడి చేసిన ఘటన చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అద్దన్ అనిల్ అల్లుడు శివ ట్రాక్టర్ తీసుకుని పొలంలోకి వెళ్లగా.. అక్కడ వేప చెట్టుపై నుంచి చిరుత దాడి చేయడంతో.. దాని నుంచి తప్పిం చుకోవడానికి ట్రాక్టర్‌పై నుంచి దూకాడు. ట్రాక్టర్ వెళ్లి అదే వేప చెట్టుకు ఢీకొనడంతో పెద్ద శబ్దం రావడంతో చిరుత అక్కడి నుంచి పారిపో యిందని, అంతకుముందు పక్క రైతు పొలంలో ఒక బర్రె దూడపై దాడి చేసిందని తెలిపారు. అనంతరం అటవీ శాఖ అధికారులు రైతులకు జాగ్రత్తలు చెప్పి వెళ్లి పోయారని పేర్కొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్

- ఒకరు మృతి, మరొకరికి గాయాలు

జడ్చర్ల, డిసెంబర్ 12 : మిడ్జిల్ మండలం రెడ్డిగూడ గ్రామానికి చెందిన జైపాల్ ఆయన భార్య శౌరీ జడ్చర్ల నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తుండగా గంగాపూర్ శివారులో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. జైపాల్ అక్కడికక్కడే మృతిచెందగా, అతడి భార్య శౌరి తీవ్రంగా గాయపడింది. జడ్చర్ల ప్రభుత్వ ఏరియా దవా ఖానకు తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మహబూ బ్‌నగర్ జిల్లా దవా ఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748